Digital, tmedia.net.in

# టీ-మీడియా

తెలుగు నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA 11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

బుధవారం 30/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# హైదరాబాద్‌లో సీన్ ఛేంజ్..



**⏭ కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు..**

**టి మీడియా , సెప్టెంబర్ 29 , హైదరాబాద్ బ్యూరో :** 2023 చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించి అధికారంలోకి వచ్చింది. రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీచింది. మూడు రంగుల జెండా రెపరెపలాడింది. అయితే తెలంగాణకు తలమానికమైన హైదరాబాద్ మహానగరంలో ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలవలేకపోయింది అధికార కాంగ్రెస్. ఓల్డ్ సిటీ వదిలేస్తే, సిటీలోని సీట్లన్నింటిని ఒక్కటి మినహాయించి గులాబీ పార్టీ కైవసం చేసుకుంది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా గులాబీ పార్టీ తరఫున గద్వాల విజయలక్ష్మి ఎంపికయ్యారు. నగరంలోని మూడు ఎంపీ సీట్లలో ఒక్కటి కూడా కాంగ్రెస్‌కి దక్కలేదు. మల్కాజ్‌గిరి నుంచి బీజేపీ ఎంపీగా ఈటల రాజేందర్, సికింద్రాబాద్ నుంచి బీజేపీ ఎంపీగా కిషన్‌రెడ్డి గెలిచారు. హైదరాబాద్ ఎంపీ షరా మామూలే అన్నట్టు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచారు.

**మూడేళ్ల తర్వాత సీన్ ఛేంజ్**

సుమారు మూడేళ్ల తర్వాత సిట్యువేషన్ టర్న్ అయింది. పొలిటికల్ సీన్ మారుతోంది. మేయర్ విజయలక్ష్మి కారు దిగి హస్తం అందుకున్నారు. ఇప్పుడు తాజా మాజీగా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. ఆ తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు ఉపఎన్నిక వచ్చింది. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత యాక్సిడెంట్‌లో మరణించడంతో ఉపఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ విజయం సాధించారు. దీంతో నగరంలో హస్తం పార్టీ ఖాతా తెరిచినట్టయింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నిక వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ (మిగతా 2లో)

# మయన్మార్‌లో సైన్యం వైమానిక దాడి

**⏭ 49 మంది మృతి!**

**టి మీడియా , సెప్టెంబర్ 29 , ఢిల్లీ బ్యూరో :** మయన్మార్‌లో సైన్యం మరోసారి వైమానిక దాడులు చేసినట్లు తెలుస్తోంది. రఖైన్? రాష్ట్రంలో మార్కెట్? సమీపంలో సైన్యం జరిపినట్లు చెబుతున్న వైమానిక దాడిలో కనీసం 49 మంది మృతి చెందారు. మరో 58 మంది గాయపడ్డారు. వీరిలో 22 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక సహాయక బృందాలు వెల్లడించాయి. మార్కెట్ ప్రాంతం కావడంతో మృతుల్లో వ్యాపారులు, కొనుగోలుదారులు, రహదారిపై వెళ్తున్నవారు ఉన్నట్లు అరాకాన్ ఆర్మీ తెలిపింది.రఖైన్‌లోని క్యౌక్తావ్ ప్రాంతం అరాకాన్ ఆర్మీ ఆధీనంలో ఉంది. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఓ సైనిక విమానం మార్కెట్ సమీపంలో రెండు బాంబులు జారవిడిచినట్లు అరాకాన్ ఆర్మీ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈ దాడిలో 49 మంది మరణించగా, 58 మంది గాయపడినట్లు



తెలిపింది. రఖైన్‌కు చెందిన సీనియర్ రెస్క్యూ అధికారి వై హున్ ఆంగ్ కూడా మృతులు, క్షతగాత్రుల సంఖ్యను ధ్రువీకరించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బంది నుంచి అందిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు (మిగతా 2లో)

# తుమ్మిడిహట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి



**⏭ సీఆర్ పాటిల్‌ను కోరిన రేవంత్ రెడ్డి**

**టి మీడియా , సెప్టెంబర్ 29 , ఢిల్లీ బ్యూరో :** దిల్లీలో జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తుమ్మిడిహట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని సీఎం కోరారు. పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇప్పించాలని, కృష్ణా జలాల (మిగతా 2లో)

# మా భూములు ఎర్రవల్లిలో కలిపారు



**⏭ న్యాయం చేయాలని పొంగులేటికి రైతుల వినతి**

**టి మీడియా , సెప్టెంబర్ 29 , హైదరాబాద్ బ్యూరో:** సిద్దిపేట జిల్లా గజ్వేలు నియోజకవర్గంలోని మార్కూక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామ రైతులకు న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో రికార్డుల మార్పులతో తమ తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కోల్పోయామని రైతులు మంత్రికి విన్నవించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ (మిగతా 2లో)






# ‘నా అనుభవం, పవన్ హుషారు’



**⏭ కేంద్రం సాయంతో ముందుకెళ్తున్నాం: సీఎం చంద్రబాబు**

**టి మీడియా , సెప్టెంబర్ 29 , నెల్లూరు:** ఉదయగిరి నుంచి పల్లెల్లో నవోదయానికి నాంది పలికామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పల్లె పండుగ 3.0 కోసం రూ.11,085 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మన పల్లెల్లో కొత్త వెలుగులు వస్తాయన్నారు. స్థానిక సంస్థల్లో తమకు అండగా నిలిచేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్‌స్పీడ్‌తో ముందుకెళ్తోందని వివరించారు. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు.అంతకుముందు (మిగతా 2లో)




# మా భూములు ఎర్రవల్లిలో కలిపారు

(మొదటి పేజీ తరువాయి)

జరిపి వాస్తవాలను వెలికితీసి అర్హులైన వారికి న్యాయం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**భూములపై హక్కులు లేకుండా చేశారు**

సచివాలయంలో శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సత్యనారాయణ, శేరి పోషయ్య, శేరి శ్రీకాంత్, పుట్ట విఠల్, పుట్ట దయానంద్, బచ్చలి జహంగీర్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం శివారు వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 38, 41, 47, 85, 88, 100లోని దాదాపు 134 ఎకరాల వ్యవసాయ భూముల్లో తమ తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రికార్డులను తారుమారు చేయడం ద్వారా తమ భూములపై హక్కులు లేకుండా చేశారని, తమ పొలాలు తమకు కాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**మోసం చేశారు**

ధరణి అమలుకు ముందు తమ వద్ద ఉన్న పాస్‌బుక్కులు, గ్రామ నక్షా పటాలను కూడా రైతులు మంత్రికి చూపించారు. ఆనాటి ప్రభుత్వంలో అధికారులు కొత్త పాస్‌బుక్కులు ఇస్తామని చెప్పి తమ వద్ద ఉన్న పాత పాస్‌బుక్కులను తీసుకున్నారని, అయితే కొత్త పాస్‌బుక్కులు ఇవ్వకుండా తమను మోసం చేశారని వారు మంత్రికి వివరించారు. నాటి ప్రభుత్వ హయాంలో ఓవర్ మ్యాపింగ్ పేరుతో శివారు వెంకటాపూర్ గ్రామ వ్యవసాయ భూములను ఎర్రవెల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో కలిపి నక్షా రూపొందించారని, దీనివల్ల తమకు తీవ్ర అన్యాయం జరిగిందని రైతులు ఆరోపించారు.

**తీవ్రంగా నష్టపోయాం**

ప్రస్తుతం ఎర్రవెల్లిలోని సర్వే నంబర్ 325లో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే తరహాలోనే శివారు వెంకటాపూర్ గ్రామంలోనూ సమగ్ర సర్వే నిర్వహించి, గ్రామ సరిహద్దులను స్పష్టంగా గుర్తించి, రికార్డులు-పాత పాస్‌బుక్కులు-గ్రామ నక్షా-క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి ఎవరికి చెందిన భూమి వారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన శివారు వెంకటాపూర్ గ్రామ రైతులకు ఇప్పటివరకు ఎలాంటి పరిహారం అందలేదని మంత్రికి వివరించారు. అదేవిధంగా దేవాసుకుంట, ముత్తిలింగం కుంటలను కూడా పాండురంగా రిజర్వాయర్‌లో విలీనం చేశారని తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణం, భూముల మ్యాపింగ్, రికార్డుల మార్పుల కారణంగా తమ గ్రామ రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అన్యాయం జరగనివ్వం**

రైతుల సమస్యలను విన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలను నిర్ధారిస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని, ఎవరి భూమి వారికి దక్కేలా చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు స్కూలు డ్రెస్ బూట్లు బెల్టులు పంపిణి

**టీ మీడియా, సెప్టెంబర్ 29, పెబ్బేరు:**




వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన స్కూలు డ్రెస్ లను బూట్లను బెల్టు లను ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ సుశ్రుతు బేగం ఆహ్వానం మేరకు రాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులకు పంపిణి చేశారు అనంతరం నాయకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి విద్య కు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని కావున విద్యార్థులుఉన్నత చదువు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు ఈ కార్యక్రమం లో మండల నాయకులు సత్య నారాయణ రెడ్డి భగవంతు నాయుడు రామ్మోహన్ రెడ్డి శేఖర్ రెడ్డి బాలరాజు యాదవ్ ప్రవీణ్ రెడ్డి శేఖర్ మోహన్ చంద్ర శేఖర్ లు పాల్గొన్నారు.

# బీజేపీ నిరసన.. దిష్టిబొమ్మ దగ్ధం సందర్భంగా ఉద్రిక్తత

**టీ మీడియా, సెప్టెంబర్ 29 ,ఆత్మకూర్:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు అమరచింతలో బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రేవంత్ రెడ్డి "జై శ్రీరామ్", "హర హర మహాదేవ్" నినాదాలపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం గాంధీ కూడలిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ జెండా కట్ట వైపు ర్యాలీగా బయలుదేరారు. బీజేపీ జెండా కట్ట వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.అయినప్పటికీ బీజేపీ నాయకులు దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో నిరసన కార్యక్రమం చేశారు. సీఎం వ్యాఖ్యలపై ఆయన హిందువులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు, 8వ వార్డు కౌన్సిలర్ మేర్వ రాజు.9వ వార్డు కౌన్సిలర్ విష్ణు.బీజేపీ రూరల్ ప్రెసిడెంట్ ఉ సర్పంచ్ మల్లారెడ్డి. క్యామా భాస్కర్. గొల్ల శ్రీనివాసులు.గోవర్ధన్ . అనిల్.శ్రీను.తిర్నాపల్లి రవి.హమాలీ వెంకటేష్.చాకలి రవి. తోకలి గణేష్. బీజే వై యం టౌన్ నాయకులు వగ్గు సందీప్.ఉదయ్ గౌడ్. వగ్గు సాయి రామ కృష్ణా రెడ్డి.పాల్గొన్నారు.

# గ్రామాన్ని సందర్శించిన పురావస్తు శాఖ అధికారులు

**టీ మీడియా,సెప్టెంబర్ 29, పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని సుగూరు గ్రామం శ్రీరంగాపూర్ మాజీ జెడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి మేరకు తెలంగాణా పురావస్తు శాఖ అధికారులు అర్జునా రావు అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింగ్ నాయక్ బృందం సుగూరు గ్రామంలోని చారిత్రక కట్టడాలను పురాతన విగ్రహాలను సుగూరు చారిత్రకతను ప్రాధాన్యాతా వివరాలను సేకరించారు గ్రామానికీ చెందిన సితార టైలర్ వెంకటేశ్వర్లు గ్రామంలో మినీ మ్యూజియం ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను కోరారు.

# తేజవత్ రాము మరణం తీరని లోటు :మాజీ జెడ్పీటీసీ



**టీ మీడియా,సెప్టెంబర్29,చింతూరు:**

చింతూరు మండలం, ఏడుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీ లోని దొంగల జగ్గారం గ్రామానికి చెందిన ప్రముఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సీపీ) నాయకులు తేజవత్ రాము అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని పలువురు నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాము భౌతికకాయానికి స్థానిక మాజీ జెడ్పీటీసీ చిచ్చడి మురళి తో పాటు పలువురు వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మాట్లాడుతూ.. తేజవత్ రాము పార్టీ ఆవిర్భావం నుండి నమ్మకమైన కార్యకర్తగా, ప్రజల మనిషిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని గుర్తుచేసుకున్నారు. ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండే ఒక మంచి నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సీపీ శ్రేణులు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ అన్ని వేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సంతాప కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ వై రామలింగారెడ్డి, మండల నాయకులు కోట్ల కృష్ణ,మాజీ సర్పంచ్ సవలం సత్తిబాబు,మాజీ ఎంపీటీసీ ఎడమ అర్జున్, మాజీ ఉప సర్పంచ్ బి బాబురావు, ధర్ముల విప్లవ కుమార్ , మరియు స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాముకు నివాళులర్పించారు.

# మయన్మార్‌లో సైన్యం వైమానిక దాడి

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించినట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్రంలోని ప్రధాన హోల్‌సేల్ మార్కెట్**

దాడి జరిగిన మార్కెట్ రఖైన్ రాష్ట్రంలోని ప్రధాన హోల్‌సేల్ వాణిజ్య కేంద్రాల్లో ఒకటిగా స్థానిక అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు, కొనుగోలుదారులు ఇక్కడికి వస్తుంటారు. దీంతో వైమానిక దాడి జరిగిన సమయంలో మార్కెట్ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నట్లు సమాచారం. దాడి తర్వాత అక్కడి భవనాలు మంటల్లో చిక్కుకున్న దృశ్యాలు, దెబ్బతిన్న వాహనాలు, సమీపంలోని వంతెనకు జరిగిన నష్టానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వెలువడ్డాయి.

**ప్రతీకారం తప్పదన్న అరాకాన్ ఆర్మీ**

తమ ఆధీనంలోని ప్రాంతంలో జరిగిన ఈ దాడిపై అరాకాన్ ఆర్మీ తీవ్రంగా స్పందించింది. ప్రజలకు భారీగా ప్రాణనష్టం కలిగించే ఉద్దేశంతో వైమానిక దాడులకు పాల్పడిన వ్యక్తులు, సంస్థలపై త్వరలో ప్రతీకార చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. మరోవైపు మయన్మార్ సైన్యం ఈ దాడిపై వెంటనే ఎలాంటి ప్రకటన చేయలేదు. గతంలో మాత్రం తాము సైనిక లక్ష్యాలనే లక్ష్యంగా చేసుకుంటామని సైన్యం చెబుతూ వచ్చింది. ప్రతిఘటన వర్గాలను ఉగ్రవాద సంస్థలుగా పేర్కొంటూ ఆరోపణలు చేసింది.గత డిసెంబరులోనూ రఖైన్‌లోని మ్రౌక్-యూ టౌన్‌షిప్‌లో సైనిక వైమానిక దాడిలో కనీసం 34 మంది మరణించగా, 80 మంది గాయపడినట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. మయన్మార్‌లో 2021 ఫిబ్రవరి 1న సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత దేశవ్యాప్తంగా రాజకీయ, సాయుధ ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. అప్పటి ఎన్నికైన ప్రభుత్వం నుంచి అధికారాన్ని సైన్యం తీసుకోవడంతో విస్తృతంగా నిరసనలు వెల్లువెత్తాయి. భద్రతా దళాల అణచివేతకు వ్యతిరేకంగా పలువురు ఆయుధాలు చేపట్టడంతో అనేక ప్రాంతాల్లో సైన్యం, ప్రతిఘటన బృందాల మధ్య పోరు కొనసాగుతోంది. రఖైన్‌లో అరాకాన్ ఆర్మీ కీలకమైన సాయుధ సంస్థగా ఎదిగింది. 2023 నవంబర్‌లో ఆ సంస్థ సైన్యంపై పెద్ద ఎత్తున దాడులు ప్రారంభించింది. అప్పటి నుంచి రఖైన్‌లోని 17 టౌన్‌షిప్‌లలో 14 ప్రాంతాలపై తన నియంత్రణ సాధించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఒక కీలక ప్రాంతీయ సైనిక ప్రధాన కార్యాలయాన్ని కూడా స్వాధీనం చేసుకుంది. రఖైన్‌లో ఘర్షణలు ముదరడంతో వాణిజ్య మార్గాలపై సైన్యం ఆంక్షలు విధించినట్లు సమాచారం. దీనివల్ల ఆహార సరఫరాలు దెబ్బతిని కొరత మరింత తీవ్రమైనట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో జనసాంద్రత ఉన్న మార్కెట్ ప్రాంతంలో జరిగిన తాజా వైమానిక దాడి మరింత ఆందోళనకు దారితీసింది.

# హైదరాబాద్‌లో సీన్ ఛేంజ్..

(మొదటి పేజీ తరువాయి)

విజయం సాధించారు. దీంతో హైదరాబాద్‌లో కాంగ్రెస్ టాలీ రెండుకు పెరిగింది.

**ఇప్పుడు ఖైరతాబాద్ వంతు**

ఇప్పుడు ఖైరతాబాద్ వంతు వచ్చింది. అక్కడ కూడా గెలిస్తే సిటీలో కాంగ్రెస్ ముచ్చటగా మూడో సీటు గెలిచినట్టు అవుతుంది. 2023లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్‌లోకి జంప్ చేసిన దానం నాగేందర్‌పై కోర్టు అనర్హత వేటు వేసింది. దీంతో ఆ సీటు ఖాళీ అయింది. రాబోయే ఉపఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుస్తానన్నారు దానం. ఒకవేళ ఖైరతాబాద్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే, నగరంలో కాంగ్రెస్ బలం మూడు అసెంబ్లీ సీట్లకు పెరుగుతుంది.

**నగరంలో బలం పుంజుకుంటున్న కాంగ్రెస్**

నగరంలో వరుసగా అసెంబ్లీ సీట్లను గెలుస్తూ, అంచెలంచెలుగా బలం పుంజుకుంటున్న కాంగ్రెస్.... గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లపై గురి పెట్టింది. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల నాటికి మరింత బలోపేతం అయ్యేలా కాంగ్రెస్ ఇలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందంటున్నారు విశ్లేషకులు..

# తుమ్మిడిహట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగంపై త్వరగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కోరారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో రాష్ట్ర ప్రాజెక్టుల అంశాలపై సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈ సమావేశంలో రేవంత్ రెడ్డితో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

**మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి**

తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని, త్వరగా అనుమతులు ఇప్పించాలని రేవంత్ రెడ్డి కోరారు. మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని తెలిపిన సీఎం తెలంగాణ-మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని అన్నారు. తుమ్మిడిహట్టి ఎఫ్ఆర్ఎల్ 152 మీటర్ల స్థాయిలో నిర్మాణానికి అంగీకారం కుదిరేలా చూడాలని అడిగారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తేనే గ్రావిటీతో ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని తెలిపారు.

**నిర్మాణ వ్యయం పెరుగుతోంది**

పాలమూరు-రంగారెడ్డి, డిండి, సీతారామసాగర్, గౌరవెల్లి పర్యావరణ అనుమతుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనుమతుల జాప్యంతో నిర్మాణ వ్యయం పెరుగుతోందని పేర్కొన్నారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి అనుమతులు మంజూరు చేయాలని, కేఆర్ఎంబీ ఆధ్వర్యంలో టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని సీఆర్ పాటిల్‌ను రేవంత్ రెడ్డి కోరారు.

# 'నా అనుభవం, పవన్ హుషారు'

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?తో కలిసి పల్లె పండుగ 3.0ను ప్రారంభించారు. తద్వారా గ్రామాల్లో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం రూ.11,085 కోట్లు కేటాయించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 5,391 కోట్లు కాగా రాష్ట్రం వాటా 5,694 కోట్లుగా ఉంది. కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేమీ ఇల్లు మీ హక్కు కింద పేదలకు పట్టాలు ఇస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా తయారుచేసే బాధ్యత తమదని చెప్పారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ ప్రాజెక్టులు, డేటా సెంటర్లు తెచ్చామని, స్పేస్ సిటీ, ఆటోమొబైల్, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వస్తున్నాయని వివరించారు. సుస్థిరమైన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తమకు అండగా నిలవాలని చంద్రబాబు కోరారు.ర్చామని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధిశాఖలో అనేక మార్పులు తెచ్చారని ఆయన తన శాఖలో పలు కార్యక్రమాలు చేపట్టి నిత్యం పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

# మక్తల్ నియోజకవర్గ ఇంచార్జీగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఆత్మకూరు:**




త్వరలో జరుగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మక్తల్ నియోజకవర్గ ఇంచార్జీగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ని నియమిస్తున్నట్లు మహాబూబ్నగర్ పార్లమెంటుసభ్యురాలు డీకే అరుణమ్మ తెలియజేసారు.అదేవిదంగా సహ ఇంచార్జీలుగా శ్రీ కర్నె స్వామి , శ్రీమతి జిందే జ్యోతి శ్రీనివాస్ ,జయానంద్ రెడ్డి ను నియమించారు.ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల ఎన్రోల్ మెంట్ ప్రక్రియలో మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలోని పట్టభద్రులను గుర్తించి వారి పేర్లను ఓటర్లుగా నమోదు చేసే విషయంలో రాజీ పడకుండా పని చేయాలనీ శ్రీమతి డీకే అరుణమ్మగారు సూచించారు.మాపై నమ్మకముంచి ముందుకు నడిపిస్తున్న జేజమ్మ కి హృదయపూర్వక అభినందనలు తెలిపిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి . ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని పట్టబద్రులను గుర్తించి ఎన్రోల్ మెంట్ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేసారు.

# ఈదురుగాలుల బీభత్సం



## బిఎస్ఎన్ఎల్ 4జి టవర్‌పై కూలిన భారీ వృక్షం!

**టీ మీడియా,సెప్టెంబర్29,చింతూరు:**
ఇటీవల సంభవించిన తీవ్ర తుఫాను, దానికి తోడైన భారీ ఈదురుగాలులు, కుండపోత వర్షం వల్ల మన్యం గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా డొంకరాయి సమీపంలోని శాంతినగర్ గ్రామంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ 4జి టవర్ వద్ద ఒక ప్రమాదకర సంఘటన చోటుచేసుకుంది. టవర్ పక్కనే ఉన్న ఎండిపోయిన వృక్షం, గాలి తీవ్రతకు ఒక్కసారిగా విరిగి బిఎస్ఎన్ఎల్ 4జి టవర్‌కు అమర్చిన సోలార్ ప్యానెళ్లపై పడి కూలిపోయింది.ఈ అనుకోని ప్రమాదంలో సోలార్ ప్యానెళ్లు పూర్తిగా ధ్వంసమై, తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో సంస్థకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని బిఎస్ఎన్ఎల్ నిర్వహణ (మెయింటెనెన్స్) అధికారులు వెల్లడించారు. చెట్టు కూలిన వెంటనే ఆ ప్రాంతంలో సెల్‌ఫోన్ సిగ్నళ్లు నిలిచిపోవడంతో శాంతినగర్ గ్రామస్తులు విషయాన్ని గమనించారు. నెట్‌వర్క్ రాకపోవడానికి టవర్‌పై చెట్టు పడటమే కారణమని తెలుసుకున్న స్థానికులు, వెంటనే స్పందించి ఐక్యతతో శ్రమించి ఆ వృక్షం కొమ్మలను తొలగించారు.ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న వెంటనే బిఎస్ఎన్ఎల్ టెక్నికల్, మెయింటెనెన్స్ సిబ్బంది హుటాహుటిన రెస్పాన్స్ అయ్యి రెస్క్యూ చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ప్యానెళ్లను పరిశీలించిన అనంతరం, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో నెట్‌వర్క్ సేవలను విజయవంతంగా పునరుద్ధరించినట్లు బి యస్ ఎన్ ఎల్ అధికారులు అధికారికంగా తెలిపారు. సమయస్ఫూర్తితో స్పందించి చెట్టు కొమ్మలను తొలగించడంలో సహకరించిన గ్రామస్తులకు అధికారులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# డిగ్రీ కాలేజి నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలి :ఎస్.ఎఫ్.ఐ

**టీ మీడియా,సెప్టెంబర్29,చింతూరు:**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) స్కూల్ బచావో కార్యక్రమం సందర్భంగా రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలలు పరిశీలిస్తూ చింతూరులో ఉన్న డిగ్రీ కాలేజి సందర్శించారు . ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ డిగ్రీ కాలేజీకి ఇప్పటికే నిర్మాణం చేసిన నూతన భవనం గదులు కాలేజీకి అప్పగించాలని. మరో భవనం నిర్మాణానికి 5 కోట్ల నిధులు కేటాయించారని అన్నారు. త్వరగా కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలని అలాగే పొలిటికల్ సైన్స్ కి అధ్యాపకులను కల్పించాలని, అలాగే నూతన భవనం దగ్గర అమ్మాయిలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి అక్కడ క్లాస్ లు ప్రారంభించాలని మంచినీళ్ళు సదుపాయం కల్పించాలని అన్నారు. అలాగే బాలుర హాస్టల్ పాత భవనం అవటం తో వర్షానికి నీరు కారుతుందని ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు బిక్కు బిక్కుమని ఉంటున్నారని అన్నారన్నారు. కాబట్టి తక్షణమే హాస్టల్ భవనాలు నిర్మాణం చేయాలని, అమ్మాయిల హాస్టల్ లో త్రాగునీరు, వాడుక నీరు కూడా ఇబ్బంది గా ఉన్నాయని,



వంట గది లేదని అన్నారన్నారు. తక్షణమే మంచినీరు సదుపాయం కల్పించాలని, వంట గది కూడా నిర్మాణం చేయాలని అన్నారు. విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కమిటి సభ్యులు లోవరాజు, ఎస్.ఎఫ్. ఐ నాయకులు వై. భాస్కర్, క్రాంతి, గిరిజన సంఘం నాయకులు లక్ష్మణ్, సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్వాసన సమస్యకు స్వస్తి పలికిన సర్పంచ్

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఆళ్లపల్లి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఎదురవుతున్న డ్రైనేజీ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించారు. పాఠశాల ఆవరణలోని డ్రైనేజీ లీకేజీ వల్ల తీవ్ర దుర్వాసన వస్తుండటంతో, విద్యార్థినుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుస్మిత చొరవతో తక్షణ తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టారు.?విద్యాలయ ఆవరణలో డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల వస్తున్న దుర్వాసనతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న సర్పంచ్ వాసం సుస్మిత తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో విద్యార్థినులకు ఎలాంటి వ్యాధులు, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ఈ మరమ్మత్తు పనులు పూర్తి చేయించారు.ఈ పునరుద్ధరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ "విద్యార్థినుల ఆరోగ్యం, వారి విద్యాబోధనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం స్థానిక ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత. సమస్య చిన్నదైనా, పెద్దదైనా విద్యార్థుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తాం" అని పేర్కొన్నారు. వేగంగా స్పందించి పనులు చేపట్టిన సర్పంచ్‌ను ఆయన అభినందించారు?హాస్టల్‌లో ఉన్న విద్యార్థినుల సంక్షేమం కోసం సర్పంచ్ మరియు నాయకులు చూపిన చొరవపై కేజీబీవీ ఉపాధ్యాయులు, బాలికల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.?ఈ పనుల పరిశీలన మరియు పర్యవేక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఆరిఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ సాయి, విద్యాలయ ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ పర్యటన



## పలు కుటుంబాలను పరామర్శ

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఖమ్మం :**
నగరంలో మంగళవారం నాడు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. అందులో ముందుగా ఖమ్మం కార్పొరేషన్‌లోని నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నున్నా మాధవరావు మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి చర్చ్ కాంపౌండ్‌లో ఉన్న మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పొదిలి రవికుమార్ నివాసానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన వారి తండ్రి దేవేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నేతాజీ నగర్ రోడ్ నంబర్ 4లో ఆర్టీసీ కండక్టర్ సామినేని లక్ష్మీనారాయణ మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకుని కుమారుడు ఉదయ్ కిరణ్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. తదుపరి కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వెల్లంపల్లి కిషన్‌రావు ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకుని ఆయన కుమారుడి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. అక్కడ నుండి బైపాస్ రోడ్, జర్నలిస్ట్ కాలనీ వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్ట్ వడ్డే రామారావు తండ్రి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు వడ్డే నాగయ్య ఇటీవల మృతిచెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ తర్వాత డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన ఇంజం భద్రమ్మ అనారోగ్య కారణాలతో మృతిచెందగా ఆమె కుమారుడు ధర్మరాజు గృహానికి వెళ్లి నామ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, తాత ప్రసాద్, చల్లగుండ్ల రఘు, హనుమంత రావు, కట్టా వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, పొదిల రాజేష్, జీవీవీఎల్ నరసింహారావు, దొడ్డా రామారావు, తిరుమలశెట్టి జయ ప్రకాష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, పగడాల రవి, మహేష్, సరిపూడి వెంకటేశ్వర్లు, అప్పారావు, లగడపాటి నవీన్, హరికృష్ణ, నానబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు మాజీ ఎంపీ నామ శ్రీకారంలి

## కుటుంబ సభ్యుల వివరాలు నమోదు

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఖమ్మం:**
వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఓటర్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముందుగా తన కుటుంబ సభ్యుల గ్రాడ్యుయేట్ వివరాలను నమోదు చేయించారు. నామ సతీమణి చిన్నమ్మ, కుమారులు పృథ్వి తేజ, భవ్య తేజ ల తో పాటు కమ్మ రవి, కమ్మ జ్యోత్స్న, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ, నామ సాయిరాం, కావ్య, రవీందర్, ప్రసన్న కుమారి తదితర 15 మంది కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించారు. అనంతరం పలువురు గ్రాడ్యుయేట్ల వివరాల నమోదుకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 30 మంది గ్రాడ్యుయేట్ల వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహకారం అందించాలని



తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కీలకమైనందున అర్హులైన పట్టభద్రులందరి వివరాలను సేకరించి నమోదు చేయించే దిశగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నామ సూచించారు. ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో ఆయా ప్రాంతాల్లో ఉన్న గ్రాడ్యుయేట్లను సంప్రదించి, నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్‌పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో నామ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడువు లోపు గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, అర్హులైన వారందరి వివరాలను నమోదు చేయించాలని నామ సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీం ఈ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌తో దరఖాస్తు చేయించాలని నామ సూచించారు.

# అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తాం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ

**టి మీడియా, సెప్టెంబర్ 29, వరంగల్ :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయంలో అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రూ.60 లక్షలు విలువ చేసే చెక్కులను 111 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా నేతలకు కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నోటిని అదుపులో పెట్టుకోవాలి

వర్గ విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని, కొంతమంది నేతలు నోరు హద్దులో పెట్టుకోవాలని కొండా సురేఖ హితవు పలికారు. కొంతమంది నాయకులు హద్దు మీరి మాట్లాడుతున్నారని, నోరు అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తానని హెచ్చరించారు. ఒక్కో మహిళ నలుగురిని కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా కొండా దంపతులను విమర్శించాలంటే నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కొండా అభిమానులను, కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శించే వారు ఇకపై జాగ్రత్తగా ఉండాలని



సూచించారు. ప్రతిపక్ష నేతలు నాయకులు గాలిలో కత్తులు తిప్పుతున్నారని మండిపడ్డారు. వారిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు.

# పట్టభద్రుల ఓటరుగా మళ్లీ నమోదు తప్పనిసరి

## తహసీల్దార్ వెంకటేశ్వర్లు

**టీ మీడియా,సెప్టెంబర్29,సింగరేణి(కారేపల్లి):**
నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సింగరేణి తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలిపారు.గత పట్టభద్రుల ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు సైతం ఫాం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉన్నవారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.2024 పట్టభద్రుల ఓటర్ల జాబితాలో ఇప్పటికే పేర్లు నమోదై ఉన్నవారు కూడా ప్రస్తుత ఓటరు నమోదు ప్రక్రియలో ఫాం-18 ద్వారా మళ్లీ



దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించవచ్చని వెంకటేశ్వర్లు తెలిపారు.అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# జెన్‌జీ గళం విప్పాలి




⏭ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**టీమీడియా, న్యూఢిల్లీ :**
దేశ రాజధాని ఢిల్లీలో మహిళల భద్రతను కోరుతూ విద్యార్థులు చేస్తున్న నిరసనలకు కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. యువతులు, ముఖ్యంగా జెన్‌జీకి చెందినవారు ఈ నిరసనల్లో భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలపై జరిగిన నేరాల కారణంగా వారిపైనే ఆంక్షలు విధించకూడదని పేర్కొన్నారు. సురక్షితమైన బహిరంగ ప్రదేశాలు ఉండాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలను ఇంట్లోనే బంధించడం ఈ నేరాలకు పరిష్కారం కాదన్నారు. ఈ మేరకు రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు.
బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థను సమూలంగా మార్చాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. మహిళలపై వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని ఆయన యువతను కోరారు. ఎందుకంటే ప్రభుత్వం కేవలం ఒత్తిడి ఉన్నప్పుడే స్పందిస్తుందని పేర్కొన్నారు. శాంతియుత నిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు అని, ఆ నిరసనలకు తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని ప్రకటించారు. ఎల్ఎస్ఆర్ (లేడీ శ్రీరామ్) కాలేజీ దగ్గర్లోని పార్కుకు వాకింగ్ కోసం కోసం వెళ్లిన ఒక యువతి అత్యాచారానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు, సోషల్ మీడియా చూస్తే బిహార్‌లో ఒక బాలికపై, యూపీలో మరొకరిపై, పంజాబ్‌లో ఇంకొకరిపై అత్యాచారం జరిగిందన్న వార్తలు కనిపిస్తున్నాయని అన్నారు.
“మహిళలపై జరిగిన నేరాలకు వారిని శిక్షించడం ఆపండి. దేశవ్యాప్తంగా మహిళలు వీధుల్లో నడవడానికి భయపడుతున్నారు. వేధింపులు, అత్యాచారానికి గురవుతామని భయపడుతున్నారు. దీనికి ప్రభుత్వ సమాధానం– ఇంట్లోనే ఉండండి. ఇది పురుషాధిక్య ధోరణ తీరు: బాధితురాలిని నిందించి, నేరస్థుడిని కాపాడే వ్యవస్థ. దీనిని బద్దలు కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. మహిళలపై నేరాలకు ప్రతిస్పందనగా బహిరంగ ప్రదేశాలను సురక్షితంగా మార్చాలి. నేరాలకు పాల్పడిన వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెట్టాలి. మహిళలపై నేరాలను అరికట్టేందుకు వారిని ఇళ్లలోనే బంధించడం పరిష్కారం కాదు. దేశంలోని వీధులను సురక్షితంగా మార్చాలి. మహిళలను వేధించే పురుషుల మనస్తత్వాన్ని మార్చాలి. మహిళలపై దాడి చేసే వారిని త్వరితగతిన, ఎటువంటి మినహాయింపు లేకుండా శిక్షించడమే పరిష్కారం.”–– రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్ష నేత
ఈ నెల ప్రారంభంలో దక్షిణ ఢిల్లీలోని ఆస్థా కుంజ్ పార్కులో 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగిన నేపథ్యంలో మహిళల భద్రత కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు నిరసనలకు దిగారు. మొదటి నిరసన ప్రదర్శన సెప్టెంబర్ 23న జరిగింది. ఆ రోజు ఢిల్లీ విశ్వవిద్యాలయం, దాని అనుబంధ సంస్థలైన లేడీ శ్రీరామ్ కాలేజ్ ఫర్ ఉమెన్, మిరాండా హౌస్, గార్గి కాలేజ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీకి చెందిన సుమారు 200 మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. క్యాంపస్‌ల పరిసరాల్లో వేధింపులు, నిఘా లేమి, పోలీసు పహారా, ఇంకా విద్యాసంస్థలకు రాకపోకలు సాగించే మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసనలకు రాహుల్ మద్దతు ప్రకటించారు.
అలాగే దేశ రాజధాని ఢిల్లీలో మహిళలు, విద్యార్థుల భద్రతపై ఆప్ సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళల భద్రత విషయంలో ఢిల్లీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించింది. “బీజేపీ మహిళా ముఖ్యమంత్రి వల్ల ఢిల్లీ ఏం సాధించింది? కల్కాజీ ఆలయం నుంచి తిరిగి వస్తుండగా 17 ఏళ్ల బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఎల్ఎస్ఆర్ వంటి ప్రతిష్టాత్మక కళాశాల కూడా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. ఢిల్లీలో ప్రతిరోజూ బాలికలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. “ అని ఢిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు.
మరోవైపు, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని జనగణన కమిటీ (డెమోగ్రఫీ ప్యానెల్) గత 15 ఏళ్ల జనన, వాహన రిజిస్ట్రేషన్లు, పాఠశాల నమోదులు, ఆస్తి లావాదేవీలకు సంబంధించిన మతాల వారీగా డేటాను రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కోరినట్లు వచ్చిన వార్తలపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. జనగణన కమిటీకి స్పష్టంగా దురుద్దేశపూరిత అజెండా ఉందని ఆరోపించింది.

# మధ్యాహ్న భోజన నాణ్యతపై డీడబ్ల్యూఓ ఆరా

⏭ వంటశాల,తరగతి గదులు, మరుగుదొడ్ల పరిశీలన

**టీ మీడియా,సెప్టెంబర్29,సింగరేణి(కారేపల్లి):**
కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) ఆలేటి ప్రమీల మంగళవారం తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత,వంటశాల పరిశుభ్రత,వంట నిర్వహణ తదితర అంశాలను ఆమె పరిశీలించారు.వంట నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని,వంట చేయడంతో పాటు విద్యార్థులకు భోజనం వడ్డించే సమయంలో చేతులకు గ్లౌజులు ధరించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన,పరిశుభ్రమైన భోజనం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులు,మరుగుదొడ్లను డీడబ్ల్యూఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ రాజ్ ఆమె దృష్టికి తీసుకెళ్లారు.తరగతి గదుల సీలింగ్‌కు మరమ్మతులు చేపట్టాలని,మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మతులు చేయించాలని కోరారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని కోరుతూ డీడబ్ల్యూఓ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు.పాఠశాలలోని సమస్యలను పరిశీలించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని డీడబ్ల్యూఓ ప్రమీల హామీ ఇచ్చారు.డీడబ్ల్యూఓ వెంట ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో కె.ఉమా,సూపర్‌వైజర్లు సత్యశీల,విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.



# హక్కులను విస్మరిస్తున్న విశాఖ స్టీల్ యాజమాన్యం

⏭ వేతనాల పెంపు,సెలవుల అమలులో అన్యాయం

⏭ టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య విమర్శ

**టీ మీడియా,సెప్టెంబర్29,సింగరేణి(కారేపల్లి):**
విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్ధంగా కల్పించాల్సిన హక్కులను అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య విమర్శించారు.మాదారం విశాఖపట్నం డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న 12 మంది కాంట్రాక్ట్ కార్మికులు టీయూసీఐ యూనియన్‌లో చేరిన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మికుల శ్రమకు అనుగుణంగా వేతనాలు పెంచడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రామయ్య ఆరోపించారు.ప్రభుత్వం ప్రకటించిన సెలవులను సైతం కార్మికులకు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు వర్తించే చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని,కార్మికులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి టీయూసీఐ అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా 12 మంది కాంట్రాక్ట్ కార్మికులు టీయూసీఐ యూనియన్‌లో చేరగా,వారిని నాయకులు ఆహ్వానించారు.కార్యక్రమంలోటీయూసీఐకారేపల్లి ,కామేపల్లిఏరియాకార్యదర్శిధారావత్సక్రు,నాయకులవీరు,రమేష్,కృష్ణ,వెంకన్న,బావుసింగ్,సురేష్,నాగేశ్వరరావు,కిరణ్,రాజేష్,భద్రయ్య,సూర్య తదితరులు పాల్గొన్నారు.




# డా. కంకనాల శ్రీధర్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్

**టీ మీడియా,సెప్టెంబర్29,హైదరాబాద్:**
మల్లారెడ్డి డీమ్డ్ టు బీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌కు చెందిన ప్రొఫెసర్ డా. కంకనాల శ్రీధర్ రెడ్డిప్రతిష్ఠాత్మక పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ (పీడీఎఫ్) ను విజయవంతంగా పూర్తి చేశారు.ఎస్ఆర్ యూనివర్సిటీ, వరంగల్‌లిలోని స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో ఆగస్టు 2025 నుంచి ఆగస్టు 2026 వరకు ఆయన పోస్ట్ డాక్టోరల్ పరిశోధన నిర్వహించారు. లి“ఫెడరేటెడ్ అండ్ ఎక్స్‌ప్లైనబుల్ డీప్ లెర్నింగ్ ఫర్ ఫెయిర్, ప్రైవసీ–ప్రిజర్వింగ్ స్కిన్ క్యాన్సర్ డిటెక్షన్ అండ్ క్లినికల్ ట్రాన్స్‌లేషన్”లి అనే అంశంపై పరిశోధన చేపట్టారు.ఎక్స్‌ప్లైనబుల్ ఏఐ, డీప్ లెర్నింగ్, ప్రైవసీ–ప్రిజర్వింగ్ మెడికల్ ఏఐ సాంకేతికతలను ఉపయోగించి చర్మ క్యాన్సర్ గుర్తింపు, వైద్య రంగంలో కృత్రిమ మేధస్సు వినియోగంపై పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనకు ఎస్ఆర్ యూనివర్సిటీ ప్రొఫెసర్




డా. బాలజీ మరంలి సూపర్‌వైజర్‌గా వ్యవహరించారు.ఈ సందర్భంగా లిఎం.ఆర్.డీ.యూ వ్యవస్థాపక చైర్మన్, మల్లారెడ్డి గ్రూప్ , మెడ్చల్ ఎమ్మెల్యే శ్రీ చామకూర




మల్లారెడ్డి, వైస్ ఛాన్సలర్ లిలిడా. పి. రవీందర్ రెడ్డి, రిజిస్ట్రార్ లిలిప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్‌లి, డీన్లు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, పరిశోధకులు, సహచరులు డా. శ్రీధర్ రెడ్డిని అభినందించారు.

# జలాశయాలకు చేరిన నీరు

⏭ ప్రధాన నగరాల్లో తాగునీటి గండానికి ఊరట

**టి మీడియా , సెప్టెంబర్ 29 , అమరావతి బ్యూరో :**
తాగునీటికి పలు నగరాలు, పట్టణాల్లో తీవ్రమైన ఎద్దడి ఏర్పడిన నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు ఊరటనిచ్చాయి. జలాశయాల్లోకి నీరు చేరడం, భూగర్భ జలాలు పెరగడంతో తాగునీటి సమస్య నుంచి ప్రస్తుతానికి బయటపడినట్లేనని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో 25 నగరాలు, పట్టణాల్లో వర్షాకాలంలోనే తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడ్డారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల్లో నీటి నిల్వలు క్రమంగా తగ్గడంతో విశాఖపట్నం, ఒంగోలుతోపాటు మరో 23 పట్టణాల్లో తాగునీటికి కొరత ఏర్పడింది. విశాఖలో మేహాద్రిగెడ్డ, రైవాడ జలాశయాల్లో నీటి నిల్వలు ఈ నెలాఖరు వరకే పరిమితమని అధికారులు నిర్ధారించారు. భూగర్భ జలాలు సైతం అడుగంటడంతో బోర్లు పని చేయక ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో అడుగంటిన ఆశలకు తాజా వర్షాలు కాస్త ఊపిరి పోశాయి.
వారం కిందట పరిస్థితి విశాఖలో కేవలం బోర్లపై ఆధారపడే అపార్ట్‌మెంట్లలో ప్రజలు నీటి కోసం రోడ్లపైకి రావడంతో నగరపాలక సంస్థపై ఒత్తిడి పెరిగింది. ఒంగోలులో తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కనిగిరి, గుత్తి తదితర పట్టణాల్లో నీటి ఎద్దడి తలెత్తడంతో కొత్తగా బోర్లు తవ్వేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. గిద్దలూరులోనూ బోర్లు మొరాయించాయి. దీంతోపాటు ఇంకో 17 పట్టణాల్లో మరో నెల రోజుల తరువాత తాగునీటికి ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు తాగునీటి సమస్య తలెత్తే అవకాశమున్న పట్టణాల్లో పర్యటించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కమిషనర్లకు సూచనలు చేశారు.

వానలతో ఊరట

ఈ నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు తాగునీటికి ఇబ్బందిపడుతున్న నగరాలు, పట్టణాలకు సాంత్వన చేకూర్చాయి. తిరుపతి, విశాఖపట్నం, మచిలీపట్నం, ఒంగోలు, నెల్లూరు, విజయనగరం, శ్రీకాకుళం, కడప, అనంతపురం తదితర ప్రాంతాల్లో జలాశయాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లోకి నీరు చేరింది. నదుల్లో నీటి ప్రవాహం పెరగడంతో నీటి కొరత నుంచి ప్రస్తుతానికి బయటపడినట్లేనని అధికారులు తెలిపారు.
ఇంకుడు గుంతల ఏర్పాటుకు ఆదేశాలు బహుళ అంతస్తులు, అపార్ట్‌మెంట్లలో వర్షపు నీటిని భూమిలో ఇంకింపజేసేందుకు విధిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. కొత్త నిర్మాణాలు చేపట్టేటప్పుడు ఇంకుడు గుంత ఏర్పాటు తప్పనిసరి చేయాలని సూచించింది. అత్యధిక చోట్ల ఇంకుడు గుంతలు లేని కారణంగా వర్షపు నీరు వృథాగా బయటకు పోతోంది. దీనికి అడ్డుకట్ట వేయాలని ప్రభు త్వం పేర్కొంది.
విశాఖ మహా నగరంలో కొన్ని బహుళ అంతస్తుల్లో ప్రజలు బోర్లపైనా ఆధార పడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లు పని చేయక నీటి కొరత ఏర్పడింది. ఇంకుడు గుంతలు



లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అధికారుల పరిశీలనలో వెల్లడైంది. నగరపాలక సంస్థ నుంచి బల్క్ వాటర్ కనెక్షన్ తీసుకోకపోవడం, బోర్లు మొరాయించడంతో నీటికి ఇబ్బంది పడ్డారు. ఇలాంటి బహుళ అంతస్తుల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# అక్రిడిటేషన్ల ప్రక్రియపై అభ్యంతరాలు

- డిజిటల్ మీడియా పైన అస్పష్టత
- పారదర్శకతపై పెరుగుతున్న డిమాండ్లు
- పలు జిల్లాల్లో ఫిర్యాదులు, నిరసనలు

**టీ మీడియా, సెప్టెంబర్ 29,హైదరాబాద్:** తెలంగాణలో 2026--28 కాలానికి మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీపై పలు జర్నలిస్టు సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. కమిటీల ఏర్పాటు, దరఖాస్తుల పరిశీలన, అర్హతల నిర్ధారణలో పారదర్శకత పాటించాలని, ముఖ్యంగా డిజిటల్ మీడియాకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని అవి కోరుతున్నాయి.

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫిబ్రవరి 2026లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ, మండల స్థాయిలో 28,650 కలిపి మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇది కేటాయించిన




మొత్తం మాత్రమేనని, తుది వ్యక్తిగత కార్డుల జారీ సంఖ్య కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. డిజిటల్ మీడియా సంస్థల గుర్తింపు, ఉద్యోగుల అర్హతలు, అనుభవ ధ్రువీకరణ, సంస్థల నమోదు వంటి అంశాలపై స్పష్టమైన ప్రమాణాలు ప్రకటించాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ అంశాలపై ప్రభుత్వం నుంచి సమగ్ర తుది విధానం అందుబాటులో లేదని అవి పేర్కొంటున్నాయి.

**ఖమ్మంలో ఫిర్యాదు**

ఖమ్మం జిల్లాలో కమిటీ సభ్యుల నియామకం, దరఖాస్తుల పరిశీలన, అర్హతల ధ్రువీకరణలో అవకతవకలు జరిగాయంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు వినతిపత్రం సమర్పించారు. అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించలేదని, కొన్ని దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించలేదని వారు ఆరోపించారు. డిజిటల్ మీడియా ప్రతినిధులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఇవి సంఘం ఆరోపణలు మాత్రమేనని, అవకతవకలు అధికారికంగా నిర్ధారించబడలేదని పేర్కొనాలి.

**డెస్క్ జర్నలిస్టుల నిరసన**

హైదరాబాద్‌లో డెస్క్ జర్నలిస్టుల సొసైటీ 2026 జూన్‌లో నిరసన చేపట్టి, దీర్ఘకాల అనుభవం ఉన్న కొంతమంది డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ నిరాకరించారని ఆరోపించింది. డిజిటల్ మీడియా సంస్థల్లోని డెస్క్ జర్నలిస్టులు, కంటెంట్ ఎడిటర్లు, న్యూస్ ప్రొడ్యూసర్ల అర్హతలను స్పష్టంగా పరిగణించాలని డిమాండ్ చేసింది. ఈ ఆరోపణలపై శాఖ అధికారిక వివరణ స్పష్టంగా లేదు.

**హైకోర్టు ఆదేశాలు**

కమిటీల్లో తమ సంఘం ప్రతినిధులను చేర్చలేదంటూ దాఖలైన పిటిషన్‌పై 2026 ఆగస్టు 3న హైకోర్టు, ప్రతినిధుల నియామకంపై సమర్పించిన వినతిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. ఇది ప్రక్రియాపరమైన ఆదేశం మాత్రమే; ఆరోపణలు నిజమని కోర్టు తుది నిర్ణయం ఇవ్వలేదు.

కొత్త నిబంధనలను సవాలు చేసిన పిటిషన్ల నేపథ్యంలో పాత అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని కోర్టు గతంలో ఆదేశించింది. ఈ ఆదేశం పాత కార్డుల చెల్లుబాటుకే పరిమితం. జర్నలిస్టు సంఘాలు దరఖాస్తుల పరిశీలన, పత్రాల ధ్రువీకరణ, కమిటీ సభ్యుల ఎంపిక, మంజూరు--తిరస్కరణ వివరాలను జిల్లా వారీగా వెల్లడించాలని కోరుతున్నాయి. డిజిటల్ మీడియాపై స్పష్టమైన మార్గదర్శకాలు, సంఘాలతో సంప్రదింపులు, ఏకరీతి ప్రమాణాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఫిర్యాదులు, నిరసనలు ఉన్నప్పటికీ అవకతవకలు నిర్ధారించబడినట్లు చెప్పడానికి అధికారిక విచారణ లేదా తుది నిర్ణయం అవసరం.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం పకడ్బందీగా అమలు

- అదనపు కలెక్టర్ శ్రీజ

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఖమ్మం:** క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం--2010ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, వైద్య సేవలందించే సంస్థలు నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్--2010 క్రింద జిల్లా స్థాయి అప్రోప్రియట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలు, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, తనిఖీలు, ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ కేంద్రాల స్థితిగతులపై కమిటీ సమీక్షించింది.

**పెండింగ్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ పూర్తి చేయాలి**

జిల్లాలో పర్మినెంట్ రిజిస్ట్రేషన్, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియను వచ్చే నెలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియలో నిబంధనలు, కనీస ప్రమాణాలు, అవసరమైన అనుమతులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.




పార్కింగ్ విషయంలో ఆసుపత్రుల వర్గీకరణ ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ సౌకర్యాన్ని పరిశీలించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో పార్కింగ్ సదుపాయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అదే సమయంలో 10 పడకల లోపు ఉన్న నర్సింగ్ హోమ్‌ల విషయంలో పార్కింగ్ అంశాన్ని అనవసరంగా ప్రతిబంధకంగా మార్చకుండా, నిబంధనలకు అనుగుణంగా వాటిని వర్గీకరించి, అర్హత ఉన్న సంస్థలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.

**లోపాలున్న డయాగ్నస్టిక్ కేంద్రాలపై కఠిన చర్యలు**

జిల్లాలో ఇప్పటికే 16 డయాగ్నస్టిక్ కేంద్రాలను తనిఖీ చేయగా, పలు లోపాలు గుర్తించినట్లు అధికారులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేసి, గుర్తించిన లోపాలను నిర్దేశిత గడువులోగా సరిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. లోపాలను సరిదిద్దని సంస్థలకు రిజిస్ట్రేషన్ ఇవ్వకూడదని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం సంస్థలను సీజ్ చేసి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమీక్ష**

2026 జూలై 27 నుంచి ఇప్పటి వరకు ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 29 దరఖాస్తులు అందగా, 20 ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు, 9 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు సమావేశంలో తెలిపారు. పర్మినెంట్/రెన్యువల్ పర్మినెంట్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 52 దరఖాస్తులు అందగా, 16 దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నట్లు, 24 దరఖాస్తులను ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి పంపినట్లు వివరించారు. ట్రాఫిక్ అంశం కారణంగా 3 దరఖాస్తులకు సిఫార్సు చేయలేదని అధికారులు తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్, మౌళిక సదుపాయాలు, సిబ్బంది, పరికరాలు, రికార్డుల నిర్వహణ తదితర కనీస ప్రమాణాలను పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలకు ముందుగా నోటీసులు జారీ చేసి, నిర్దేశిత గడువులోగా లోపాలను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని, గడువు అనంతరం కూడా నిబంధనలు పాటించని సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం అమలును మరింత పటిష్టం చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. నరేందర్, కమిటీ సభ్యులు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ట్రాఫిక్ కంట్రోల్ లో బెల్లం మార్క్







- ప్రజా హితం గా పని చేసిన సీఐ సత్య నారాయణ

**టి మీడియా, సెప్టెంబర్ 29,ఖమ్మం:** "సత్యం గ్యారేజ్".. ఇక్కడ వాహనాలకు మాత్రమే మరమ్మతులు చేయరు.. ప్రజలు మరిచిపోయిన బాధ్యతలను కూడా గుర్తు చేసి, వాటిని సరిదిద్దే ప్రయత్నం జరుగుతుంది. సత్యం చేదుగా అనిపించినా.. దాని ఫలితం మాత్రం బెల్లం కంటే తీయగా ఉంటుందనే నమ్మకంతో విధులు నిర్వహించిన ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ బదిలీపై వెళ్తున్నారు.సత్యమే బాట.. ప్రజా ప్రయోజనమే మాట అనే ధోరణితో పనిచేసిన ఆయన.. మాటల్లో కఠినంగా కనిపించినా, ఆ కఠినత్వం వెనుక ప్రజల భద్రత, కుటుంబాల సంక్షేమం, సమాజ శ్రేయస్సు ప్రధానంగా ఉండేవి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం విలువలను తాకట్టు పెట్టే మనస్తత్వానికి ఆయన దూరంగా ఉండేవారు. విధి నిర్వహణలో రాజీకి తావులేకుండా పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

**బాధ్యతను గుర్తు చేసిన అధికారి**

"నీ గమ్యం మీదే.. నీ ప్రయాణం మీదే.. నీ ప్రాణం మీదే" అంటూ వాహనదారులకు హితబోధ చేస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంలో సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. హెల్మెట్ ధరించకపోతే ప్రమాదం తప్పదనే విషయాన్ని " అంటూ సరదాగా చెప్పినా.. దాని వెనుక ఉన్న హెచ్చరిక మాత్రం చాలా గంభీరమైనది.అల్లరి మూకలు, నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులు, శబ్ద కాలుష్యానికి కారణమయ్యే వాహనాల విషయంలో ఆయన కఠినంగా వ్యవహరించేవారు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం కంటే నిబంధనలను అమలు చేయడమే తన బాధ్యతగా భావించేవారు.

**అస్తవ్యస్త ట్రాఫిక్‌కు క్రమబద్ధమైన రూపం**

ఖమ్మం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, ఉన్నతాధికారుల సూచనల మేరకు పకడ్బందీ ప్రణాళికతో పనిచేశారు. రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, ప్రమాదకర మార్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టారు. శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ ఉల్లంఘనలు, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై అవగాహన కల్పించడంతో పాటు నిబంధనల అమలులోనూ కఠినంగా వ్యవహరించారు.

**చివాట్లు వచ్చినా.. ప్రజలకు మేలు జరిగితే చాలు**

విధి నిర్వహణలో తనకు ఎలాంటి విమర్శలు లేదా చివాట్లు ఎదురైనా.. ప్రజలకు మేలు జరిగితే అదే తన విజయమనే భావనతో పనిచేసిన అధికారిగా సత్యనారాయణకు ప్రత్యేక గుర్తింపు లభించింది. జీతం కోసం మాత్రమే కాదు.. పొగడ్తల కోసం కూడా కాదు.. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి, తమ కుటుంబాలతో ప్రశాంతంగా, ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తన లక్ష్యమని ఆయన పలుమార్లు స్పష్టం చేసేవారు.ప్రశాంతమైన ఖమ్మం.. ప్రమాద రహిత ఖమ్మం కోసం ఇలాంటి అధికారులు మరెందరో అవసరం. ట్రాఫిక్ నిబంధనల విషయంలో రాజీ పడకుండా, ప్రజల భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేసిన బెల్లం సత్యనారాయణ బదిలీ సందర్భంగా.. ఆయన సేవలను గుర్తిస్తూ 'ధృవ' పత్రిక అందిస్తున్న ఈ చిరు కానుక.

**సత్యం చేదుగా ఉండొచ్చు..**

కానీ ఆ సత్యం చూపించే దారి మాత్రం సమాజానికి తీపి భవిష్యత్తును అందిస్తుంది.